జీఆర్ఎంబీ భేటీ వాయిదా

హైదరాబాద్, ఫిబ్రవరి 5 (నమస్తే తెలంగాణ): మంగళవారం జరగాల్సిన జీఆర్ఎంబీ సమావేశం13కి వాయిదా పడింది. ఈ విషయాన్ని బోర్డు చైర్మన్ తెలుగు రాష్ట్రాలకు సమాచారమిచ్చారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

ఇ-టెండరు ప్రకటన నం.03-2024
తేది: 05-02-2024
PUB/0104

భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తూ **సీనియర్ డివిజినల్ ఇంజినీర్/కోఆర్డినేషన్/గుంతకల్** వారు దిగువ పనుల కొరకు ఇ-టెండర్లు కోరుచున్నారు.

ముగింపు తేది మరియు సమయం: 01-03-2024న 15.00 గంటల వరకు

క్ర.సం.1, **టెండరు నం.** Engg-GTL-South-1572, **పని వివరణ: గుంతకల్ డివిజన్:** రేణిగుంట ఎండ్ వద్ద యర్రగుంట్ల స్టేషన్ నందు ప్రస్తుతమున్న FOB పొడిగించుట. **ప్రకటిత విలువ:** రూ.57,85,923.31 పై, **బయానా:** రూ. 1,15,700.00 పై.

క్ర.సం.2, **టెండరు నం.** Engg-GTL-South-1573, **పని వివరణ: SW-I:**KKM-YGD స్టేషన్ల మధ్య UP & DN మెయిన్ లైన్స్‌లో కి.మీ. 293.070 నుండి 291.160=1.9 కి.మీ. వద్ద ప్రతిపాదిత సెంట్రల్ డ్రెయిన్. **SW-II:** KKM-YGD స్టేషన్ల మధ్య UP మెయిన్ లైన్‌లో కి.మీ. 284.600 నుండి 285.500=0.9 కి.మీ. వద్ద ప్రతిపాదిత టో వాల్. **SW-III:** KKM-YGD స్టేషన్ల మధ్య UP & DN మెయిన్ లైన్స్‌లో కి.మీ. 256.600 నుండి 256.900= 0.30 కి.మీ. వద్ద ప్రతిపాదిత బల్లాస్ట్ రిటైనింగ్ వాల్ మరియు SSE/P.Way/YA సెక్షన్‌లో ఐసోలేటెడ్ స్ట్రెచ్‌లు. **ప్రకటిత విలువ:** రూ. 2,58,80,064.75 పై, **బయానా:** రూ. 2,79,400.00 పై.

క్ర.సం.3, **టెండరు నం.** Engg-GTL-West-1574, **పని వివరణ:**KPD-TPTY సెక్షన్: DEN/West/GTL అధికార పరిధిలోని ADEN/TPTY సబ్ డివిజన్ యొక్క SSE/P.Way/CTO & PAK సెక్షన్‌లో RDSO ఆమోదిత H-3C క్లాస్ వెల్డింగ్ ఎలక్ట్రోడ్స్‌తో 1 ఇన్ 8.5, 1 ఇన్ 12 మరియు 1 ఇన్ 16 యొక్క వర్నొట్ టంగ్ రైల్స్ (కర్వ్‌డ్ స్విచ్‌లు) రీకండీషనింగ్ మరియు CMS క్రాసింగ్స్ యొక్క 1 ఇన్ 8.5, 1 ఇన్ 12 మరియు 1 ఇన్ 16 (@40<47 @52 Kg రైల్ సెక్షన్) రీకండీషనింగ్. **ప్రకటిత విలువ:** రూ. 33,97,787.75 పై, **బయానా:** రూ. 68,000.00 పై.

బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కొరకు http://ireps.gov.inకు లాగిన్ అవ్వండి. ఏదైనా సవరణ ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది.

డివిజినల్ రైల్వే మేనేజర్/పనులు/గుంతకల్

ఇ-టెండరు ప్రకటన నం. GNT/SG/GSU/295
తేది: 02-02-2024
PUB/0105

(CPM/GSU/GNT తరపున), దిగువ సంతకందారు దిగువ తెలిపిన పనుల కొరకు **19-02-2024న 12.00 గంటల** వరకు ఇ-టెండర్లు కోరుచున్నారు.

ఐడి నం.295, పని పేరు: దిగువ వాటికి సంబంధించి సకలవిధ సిగ్నలింగ్ & టెలికాం సదుపాయాలు: (1) గుంటూరు డివిజన్‌లోని చిట్యాల గూడ్స్ షెడ్ వద్ద హై మాస్ట్ లైట్ల ఏర్పాటు, లోడింగ్/అన్‌లోడింగ్ ఏరియా కొరకు PSC స్లీపర్ మ్యాటింగ్ ఏర్పాటు, సరిహద్దు గోడ చుట్టూ గాల్వనైజ్ షీట్లు ఏర్పాటు కొరకు సిగ్నలింగ్ & టెలికాం సదుపాయాలు. (2) గుంటూరు డివిజన్‌లోని మిర్యాలగూడ గూడ్స్ షెడ్ వద్ద హై మాస్ట్ లైట్లు, లోడింగ్ & అన్‌లోడింగ్ ఏరియాలో స్లీపర్ మ్యాటింగ్, RO డ్రింకింగ్ వాటర్ ఏర్పాటు కొరకు సిగ్నలింగ్ & టెలికాం సదుపాయాలు. (3) గుంటూరు డివిజన్‌లోని 8 కాపలా గల లెవెల్ క్రాసింగులు (SAP-REM సెక్షన్‌లో 41, VJA-SJL స్టేషన్ల వద్ద 240, MRGA వద్ద 70, RYGA వద్ద 50, VLG వద్ద 16, SRMR వద్ద 37, SJL వద్ద 232, BDPL వద్ద 17) స్థానంలో సబ్‌వేలు ఏర్పాటు చేయుటకు సంబంధించి S&T పని. **సుమారు వ్యయం:** రూ. 96,83,551/-, **బయానా/బిడ్ సెక్యూరిటీ:** రూ.1,93,700/-, **టెండర్ డాక్యుమెంటు ధర:** రూ. 0/-.

1. ఒక వేళ టెండర్లు తెరుచు తేది సెలవు దినంగా ప్రకటించినట్లయితే, తదుపరి తేదీ అనగా తదుపరి పని రోజున నిర్ణీత సమయానికి టెండర్లు తెరువబడతాయి.
2. ఇ-బిడ్ల ఆన్‌లైన్ దాఖలుకు ఆఖరి తేది **19-02-2024న 12.00 గంటల వరకు.** సవివర సమాచారం కొరకు మా వెబ్‌సైట్ www.ireps.gov.inకు లాగాన్ అవ్వండి.
3. ఏదైనా తదుపరి సమాచారం/సవరణ ఇ-పోర్టల్ www.ireps.gov.in ద్వారా మాత్రమే తెలియజేయబడుతుంది.

సీనియర్ డివిజినల్ సిగ్నల్ & టెలికాం ఇంజినీర్/GS/గుంటూరు

భారతీయ రైల్వే
రైల్వే విద్యుదీకరణ
www.ireps.gov.in

టెండరు ప్రకటన నం. RESC/EL/TN/23-24/08,
తేది: 05.02.2024
PUB/0106

భారత రాష్ట్రపతి తరపున చీఫ్ ప్రాజెక్ట్ డైరెక్టర్, రైల్వే విద్యుదీకరణ, సికింద్రాబాద్ వారు దిగువ పనుల కొరకు (ఆన్‌లైన్) ఇ-టెండరు కోరుచున్నారు.

క్ర.సం. 1, టెండరు నం. **RESC/EL/TRL/Nandapur/06,** పని వివరణ: దక్షిణ మధ్య రైల్వేలోని నాందేడ్ డివిజన్ యొక్క పూర్ణ-అకోలా సెక్షన్ (Gr. 268)లో మొత్తం టర్న్‌కీ ప్రాతిపదికపై నందాపూర్ (జిల్లా: హింగోలి) వద్ద 132 KV ట్రాక్షన్ సబ్-స్టేషన్ స్విచ్ యార్డ్ యొక్క రూపకల్పన, సరఫరా, నిర్మాణం, పరీక్షించుట మరియు పనిచేయించుట మరియు సుమారు 17.357 కి.మీ.ల రూట్ పొడవునా నందాపూర్ వద్ద ప్రతిపాదిత 132/25 KV రైల్వే ట్రాక్షన్ సబ్-స్టేషన్‌కు ట్రాన్స్‌మిషన్ లైన్ నిర్మాణం. **సుమారు విలువ:** రూ. 7,96,15,363.03, **ఆన్‌లైన్ ద్వారా చెల్లించాల్సిన బయానా:** రూ. 5,48,100/-, **టెండరు ఫారం ధర రూ. & వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవాలి :** లేదు, **పూర్తిచేయు కాలం:** 4 నెలలు (నాలుగు నెలలు), **టెండరు తెరుచు ప్రదేశం :** సికింద్రాబాద్

క్ర.సం. 1, **వివరణ: ఇ-టెండరు (ఆన్‌లైన్) ద్వారా టెండరు ముగింపు సమయం:** 15.00 గంటలు, **తేది:** 04.03.2024

క్ర.సం. 2, **వివరణ: ఇ-టెండరు (ఆన్‌లైన్) ద్వారా టెండరు తెరుచు సమయం:** 15.30 గంటలు, **తేది:** 04.03.2024

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కొరకు మరియు టెండర్ల దాఖలు కొరకు మా వెబ్‌సైట్ www.ireps.gov.inను దర్శించగలరు.
గమనిక: టెండరు డాక్యుమెంట్లకు ఏదైనా మార్పు/సవరణ/అనుబంధం అవసరమైతే, అది పైన తెలిపిన వెబ్‌సైట్‌లో విడుదల చేయబడుతుంది.

చీఫ్ ప్రాజెక్ట్ డైరెక్టర్, రైల్వే విద్యుదీకరణ, సికింద్రాబాద్
A0122

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి.

దూరవిద్య.. డిమాండ్ అదుర్స్

- **ఐదేండ్లలో 13 శాతానికి పెరిగిన ప్రవేశాలు**
- **సివిల్స్, పోటీ పరీక్షల నేపథ్యంలో ఆర్ట్స్ కోర్సుల్లో అత్యధిక చేరికలు**

హైదరాబాద్, ఫిబ్రవరి 4 (నమస్తే తెలంగాణ) : నేరుగా విద్యాసంస్థల్లో చేరి చదువుకొనే అవకాశం లేని వారికి దూరవిద్య ఒక వరం. తక్కువ ఫీజులు.. ఉద్యోగం చేస్తూనే చదువుకొనే అవకాశం ఈ విధానం ప్రత్యేకత. ఇలాంటి విశేషాలున్న దూరవిద్యా కోర్సులకు ఇటీవలికాలంలో డిమాండ్ పెరిగింది. ప్రవేశాలు ఏటేటా పెరుగుతున్నాయి. గత ఐదేండ్లలో జాతీయంగా దూరవిద్యలో 13 శాతం నమోదు పెరిగింది. అంతేగాక, సివిల్స్, పోటీపరీక్షలకు సన్నద్ధమయ్యే వారు అత్యధికంగా దూరవిద్య ద్వారా ఆర్ట్స్ కోర్సుల్లో చేరుతున్నారని అఖిల భారత ఉన్నత విద్య (ఆలిండియా సర్వే ఆన్ హైయ్యర్ ఎడ్యుకేషన్) సర్వేలో తేలింది. ఉద్యోగస్థులు, కుటుంబ పోషణ కోసం చదువులకు దూరమైన వారు దూరవిద్యను ఓ అవకాశంగా వినియోగించుకొంటున్నారు. జాతీయంగా ఇగ్నో సహా 16 రాష్ట్ర ఓపెన్ యూనివర్సిటీలు, ఒక ప్రైవేట్ యూనివర్సిటీలున్నాయి. ఇవే కాకుండా రెగ్యులర్ వర్సిటీల్లోనూ దూరవిద్యకేంద్రాలను నిర్వహిస్తున్నారు. వీటిల్లో యూజీ, పీజీ, సర్టిఫికెట్, డిప్లొమా, ఇంటిగ్రేటెడ్, పీహెచ్‌డీ వంటి కోర్సులను నిర్వహిస్తున్నారు.

మొగ్గు ఇలా..

- 2021-22 విద్యాసంవత్సరంలో దేశవ్యాప్తంగా 45.73 లక్షల మంది దూరవిద్యలో చేరారు. వీరిలో 20.06 మంది లక్షలు మహిళలు కాగా, 25.67 లక్షల మంది పురుషులున్నారు.
- 2017-18లో దూరవిద్యలో చేరిన వారి సంఖ్య 40.32 లక్షల మంది ఉంటే 2021-22కు వచ్చేసరికి 45.73 లక్షలకు పెరిగింది. మొత్తం మీద 13.42శాతం పెరగడం విశేషం.
- సెంట్రల్ ఓపెన్ యూనివర్సిటీల్లో 2017 -18లో 8.61 లక్షల మంది విద్యార్థులుంటే 2021 -22కు వచ్చేసరికి 12.6లక్షలకు పెరిగింది.
- స్టేట్ ఓపెన్ యూనివర్సిటీల్లో డిస్టెన్స్‌లో చేరుతున్న వారి సంఖ్య 2017-18లో 10.3 లక్షలుంటే 2021 -22కు వచ్చేసరికి 16.16 లక్షలకు పెరిగింది.

దూరవిద్యలో కోర్సుల వారీగా అడ్మిషన్లు

	2017-18	2018-19	2019-20	2020-21	2021-22
బీఏ	16,51,499	17,45,018	18,90,920	18,77,809	19,46,123
ఎంఏ	6,77,641	6,13,161	6,56,154	7,20,181	8,24,709
ఎమ్మెస్సీ	1,05,507	74,103	1,09,459	99,948	1,13,504
బీఎస్సీ	2,22,128	2,17,942	2,51,489	1,84,916	2,20,782
బీకాం	4,64,807	4,58,889	4,96,244	5,31,777	4,31,282
ఎంబీఏ	1,56,911	1,25,980	1,55,337	1,30,731	1,20,361
ఎంకాం	1,71,093	1,28,801	1,44,284	2,23,231	1,52,082

ఐఅండ్‌పీఆర్ కమిషనర్‌గా హనుమంతరావు బాధ్యతలు

బాధ్యతలు స్వీకరిస్తున్న హనుమంతరావు

హైదరాబాద్, ఫిబ్రవరి 5 (నమస్తే తెలంగాణ): సమాచార పౌరసంబంధాలశాఖ నూతన కమిషనర్‌గా నియమితులైన ఎం హనుమంతరావు సోమవారం మాసబ్‌ట్యాంక్ సమాచార భవన్‌లో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆ శాఖ అధికారులతో సమావేశమై శాఖాపరమైన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన సమాచారాన్ని అట్టడుగుస్థాయి నుంచి ప్రచారం చేయడంలో సమాచారశాఖ కీలక పాత్ర పోషిస్తున్నట్టు తెలిపారు. అధికారులు అందుకు అనుగుణంగా పనిచేయాలని కోరారు. అనంతరం సచివాలయంలో ఐఅండ్‌పీఆర్ ప్రత్యేక కార్యదర్శిగానూ బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎఫ్‌డీసీ కిషోర్‌బాబు, అడిషనల్ డైరెక్టర్ నాగయ్య కాంబ్లే, జాయింట్ డైరెక్టర్లు జగన్, వెంకట్‌రమణ, వెంకటేశ్వరరావు, శ్రీనివాస్, సీఐఈ రాధాకృష్ణ, డిప్యూటీ డైరెక్టర్లు, అసిస్టెంట్ డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

అనిత బాధ్యతల స్వీకరణ

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్ అనితారామచంద్రన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం టీఎస్‌పీఎస్సీ కార్యదర్శిగా పనిచేస్తున్న ఆమెను పీఆర్ ఆర్‌డీ కమిషనర్‌గా ప్రభుత్వం బదిలీ చేసింది. బాధ్యతలు స్వీకరించిన ఆమెను పలువురు అధికారులు అభినందించారు. అనంతరం శాఖకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఐఅండ్‌పీఆర్ కార్యదర్శిగా సంజయ్‌జాజు

హైదరాబాద్, ఫిబ్రవరి 5 (నమస్తే తెలంగాణ): సీనియర్ ఐఏఎస్ అధికారి సంజయ్‌జాజు సోమవారం రాష్ట్ర సమాచార, ప్రజా సంబంధాల మంత్రిత్వశాఖ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. ఆయన తెలంగాణ క్యాడర్‌కు చెందిన 1992-బ్యాచ్ ఐఏఎస్ అధికారి. బాధ్యతలు స్వీకరించిన ఆయనకు మాజీ కార్యదర్శి అపూర్వచంద్ర, మంత్రిత్వశాఖ, వివిధ మీడియా విభాగాల ఇతర అధికారులు స్వాగతం పలికారు.

బీసీ సంక్షేమశాఖ కమిషనర్‌గా బాల మాయాదేవి బాధ్యతలు

హైదరాబాద్, ఫిబ్రవరి 5 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ కమిషనర్‌గా నియమితులైన బాల మాయాదేవి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. బీసీ సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శిగా వ్యవహరించిన బుర్రా వెంకటేశం స్థానంలో బాల మాయాదేవిని నియమిస్తూ ప్రభుత్వం ఇటీవలే ఉత్తర్వులు జారీ చేసింది. బాధ్యతలు స్వీకరించిన మాయదేవిని బీసీ సంక్షేమశాఖ జేడీ చంద్రశేఖర్, డిప్యూటీ డైరెక్టర్ సంధ్య, ఫైనాన్స్ మేనేజర్ ఝాన్సీ, ఎంజేపీ సొసైటీ కార్యదర్శి డాక్టర్ మల్లయ్యభట్టు కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

మల్లారెడ్డి దవాఖానలో క్యాథ్‌ల్యాబ్

- **అర్జునఅవార్డీ ఈషాసింగ్‌తో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి**


మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ వైద్యశాలలో 'క్యాథ్ ల్యాబ్'ను అర్జున అవార్డు గ్రహీత ఈషాసింగ్‌తో కలిసి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

దుండిగల్, ఫిబ్రవరి 5: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గాజులరామారం సర్కిల్ సూరారంలోని మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ వైద్యశాలలో 'క్యాథ్‌ల్యాబ్'ను జాతీయ ఒలింపిక్ షూటర్, అర్జున అవార్డు గ్రహీత ఈషాసింగ్‌తో కలిసి మేడ్చల్ ఎమ్మెల్యే, మల్లారెడ్డి హెల్త్ సిటీ ఫౌండర్ చైర్మన్ సీహెచ్ మల్లారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైద్యశాలలో అత్యాధునిక క్యాథెటరైజేషన్ లాబోరేటరీ (క్యాథ్‌ల్యాబ్)ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోనే ఇది మొట్టమొదటిదని తెలిపారు. ప్రజల ఆరోగ్య సంరక్షణలో నారాయణ మల్లారెడ్డి వైద్యశాల ముందున్నదని, అధునాతన పరికరాల సహాయంతో రోగులకు సత్వర, కచ్చితమైన రోగ నిర్ధారణ, వైద్యం అందిస్తున్నదని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైద్యశాల చైర్మన్ డాక్టర్ భద్రారెడ్డి, డైరెక్టర్ డాక్టర్ ప్రీతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేడారానికి 6 వేల బస్సులు

- **18 నుంచి 25 వరకు సేవలు**
- **16న మేడారంలో బేస్‌క్యాంప్**
- **భక్తులకు ఇబ్బంది లేకుండా టీఎస్ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు**

హైదరాబాద్, ఫిబ్రవరి 5 (నమస్తే తెలంగాణ): ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర మేడారానికి వెళ్లే భక్తుల సౌకర్యార్థం టీఎస్ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నది. భక్తులను తరలించేందుకు ఆరు వేల ప్రత్యేక బస్సులను నడపనున్నట్టు ప్రకటించింది. మేడారం జాతర 21 నుంచి 24 వరకు జరుగనుండగా, భక్తుల రద్దీ దృష్ట్యా ఈ నెల 18 నుంచి 25 వరకు ప్రత్యేక బస్సులను నడుపనున్నట్టు తెలిపింది. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమక్క-సారలమ్మ జాతర సందర్భంగా టీఎస్ఆర్టీసీ ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను ఉన్నతాధికారులతో కలిసి సోమవారం రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క పరిశీలించినట్టు ఆ సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. 16న మేడారంలో టీఎస్ఆర్టీసీ బేస్‌క్యాంప్‌ను ప్రారంభిస్తామని పేర్కొన్నారు. మేడారం జాతరలో దాదాపు 14 వేల మంది ఆర్టీసీ సిబ్బంది విధులు నిర్వహిస్తారని చెప్పారు. 30 లక్షల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నామని, భక్తుల రద్దీకి అనుగుణంగా బస్సులు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఉమ్మడి వరంగల్, కరీంనగర్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల నుంచి మేడారానికి భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఆయా జిల్లాల భక్తులకు సరిపడా బస్సులు ఏర్పాటు చేస్తామని సజ్జనార్ చెప్పారు.

ఖమ్మం 'పాస్‌పోర్టుల'పై ఎన్ఐఏ దృష్టి

- **సోదాలు చేసే అవకాశం**
- **పోలీసుల అదుపులో నలుగురు బంగ్లాదేశీయులు**
- **భారతీయులను వివాహమాడిన రోహింగ్యాలు**

హైదరాబాద్, ఫిబ్రవరి 5 (నమస్తే తెలంగాణ): ఇటీవల ఖమ్మంలో వెలుగుచూసిన నకిలీ పాస్‌పోర్టుల వ్యవహారంపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) అధికారులు దృష్టి సారించనున్నట్టు తెలిసింది. నకిలీ ధ్రువపత్రాలు సమర్పించి, ఆధార్‌కార్డు, పాస్‌పోర్టులు పొందిన నలుగురు బంగ్లాదేశీయులను ఖమ్మం పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. పోలీసులకు నిందితులు ఇచ్చిన సమాచారం మేరకు త్వరలోనే ఎన్ఐఏ అధికారులు ఖమ్మంలో సోదాలు చేపట్టే అవకాశం ఉన్నట్టు తెలిసింది. నలుగురు బంగ్లాదేశీయులైన మొహమ్మద్ నూర్ నబీ అలియాస్ షేక్ నూర్ నబీ, మొహమ్మద్ సాగర్ అలియాస్ బోడ సాగర్, షేక్ జమీర్ అలియాస్ మహమ్మద్ జమీర్, మహమ్మద్ అమీనూర్ మండల్ నుంచి వివరాలు సేకరిస్తున్నారు. కొన్నేండ్లుగా బంగ్లాదేశ్, మయన్మార్‌కు చెందిన కొందరు రోహింగ్యాలు దేశంలోకి అక్రమంగా ప్రవేశించి.. భారతీయులను పెండ్లి చేసుకొని అక్కడే స్థిరపడుతున్నారని ఎన్ఐఏ సోదాల్లో గుర్తించింది. ఆదివారం మయన్మార్‌కు చెందిన ముగ్గురిపై ఎన్ఐఏ చార్జిషీటు దాఖలు చేసింది.

ఓటు నమోదుపై పట్టభద్రుల అనాసక్తి

- **ఈసీ నిబంధనతో ఓటర్ల విసుగు**
- **నేటితో ముగియనున్న గడువు**
- **గతం కంటే భారీగా తగ్గిన దరఖాస్తులు**

హైదరాబాద్, ఫిబ్రవరి 5 (నమస్తే తెలంగాణ): త్వరలో ఉప ఎన్నిక జరగనున్న నల్లగొండ-వరంగల్-ఖమ్మం పట్టభద్రుల స్థానానికి ఓటు హక్కు నమోదు చేసుకొనేందుకు పట్టభద్రులు ఆసక్తి చూపడం లేదు. ఓటరు నమోదుకు మంగళవారంతో గడువు ముగుస్తుండగా ఇప్పటివరకు 3.30 లక్షల మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు. గత గ్రాడ్యుయేట్స్ ఎన్నికల్లో నమోదు చేసుకున్న దాదాపు 5.50 లక్షల మందితో పోల్చితే ఇది తక్కువ. ఈ సారి ఇంకా ఎక్కువ సంఖ్యలో గ్రాడ్యుయేట్లు పెరగాల్సి ఉండగా, ఆ స్థాయిలో ఓట్లు నమోదు అయ్యే సూచనలు కనబడటం లేదని రాజకీయ పార్టీల ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొత్తగా ఓటు హక్కు కోరుకునేవారితోపాటు ఇప్పటికే ఓటర్లుగా ఉన్న గ్రాడ్యుయేట్స్ సైతం మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని ఎన్నికల సంఘం నిబంధన విధించడం సమస్యాత్మకంగా మారింది. పదే పదే ఓటు నమోదుపై గ్రాడ్యుయేట్స్ విసుగు చెందుతున్నారు. ఓటుహక్కు ఉన్నవారు కూడా మళ్లీ దరఖాస్తు చేసుకోవాలనే నిబంధనపై అసహనం వ్యక్తంచేస్తున్నారు. గత ఎన్నికల సమయంలో ఓటుహక్కు పొందినవారిని కొనసాగిస్తూ కొత్త వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తే సరిపోయేది కదా? అని ప్రశ్నిస్తున్నారు. ఈ నిబంధనను కేంద్ర ఎన్నికల సంఘం సవరించాలని సూచిస్తున్నారు. నల్లగొండ- ఖమ్మం - వరంగల్ గ్రాడ్యుయేట్ స్థానం ఉప ఎన్నికల్లో ఓటర్లు దరఖాస్తు చేసుకొనేందుకు మంగళవారం గడువు ముగియనున్నది. అర్హులైన వారు ఆన్‌లైన్‌లో, ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. 24న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రకటిస్తారు. దీనిపై అభ్యంతరాలను మార్చి 14 లోపు తెలపాల్సి ఉంటుంది. తుది ఓటరు జాబితాను ఏప్రిల్ 4న ప్రకటిస్తారు.

నెలాఖరులో ఎప్‌సెట్ నోటిఫికేషన్

- **ఈ నెల 22న విడుదలచేసే అవకాశం**
- **ఇంటర్‌లో వందశాతం సిలబస్‌కు ప్రశ్నలు**
- **నేడు ఎప్‌సెట్, పీజీఈసెట్ కమిటీ సమావేశాల నిర్వహణ**

హైదరాబాద్, ఫిబ్రవరి 5 (నమస్తే తెలంగాణ): టీఎస్ ఎప్‌సెట్ (ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ) నోటిఫికేషన్ ఈ నెలాఖరులో విడుదల కానున్నది. ప్రాథమిక సమాచారం మేరకు ఈ నెల 22న నోటిఫికేషన్ ఇస్తారని తెలిసింది. ఈ నెల 27, 28 నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమయ్యే అవకాశం ఉన్నది. ఇంటర్ హాల్‌టికెట్లతో దరఖాస్తుల స్వీకరణ ముడిపడి ఉన్నందున నెలాఖరు నుంచే దరఖాస్తులను స్వీకరించాలని అధికారులు నిర్ణయించారు. టీఎస్ ఎప్‌సెట్ కమిటీ, పీజీఈసెట్ కమిటీ మంగళవారం సమావేశంకానున్నాయి. సమావేశంలో సిలబస్ ఆమోదం సహ షెడ్యూల్‌ను ఖరారు చేసే అవకాశం ఉన్నది. నిరుడు ఇంటర్ ఫస్టియర్‌లో 70శాతం, సెకండియర్‌లో 100శాతం సిలబస్‌కు నిర్వహించగా, ఈసారి 100శాతం సిలబస్‌కు నిర్వహించే అంశాన్ని సెట్ కమిటీ సమావేశం ఎజెండాలో చేర్చింది. మంగళవారం సమావేశంలో సిలబస్‌ను ఆమోదిస్తారు. నిరుడు ఎప్‌సెట్‌లో ప్రశ్నల వెయిటేజీలో మార్పులు చోటుచేసుకోగా, ఈ ఏడాది ఫస్టియర్‌కు, సెకండియర్‌కు సమాన వెయిటేజీని అమలుచేస్తారు.

ఎప్‌సెట్ కో-కన్వీనర్‌గా విజయ్‌కుమార్‌రెడ్డి

ఎప్‌సెట్ కో-కన్వీనర్‌గా జేఎన్టీయూ ఇంజినీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయ్‌కుమార్ రెడ్డి నియమితులయ్యారు. గతంలో విజయ్‌కుమార్‌రెడ్డి ఈసెట్ కన్వీనర్‌గా, ఎప్‌సెట్ కో-కన్వీనర్‌గా సేవలందించారు. పీజీఈసెట్ కో-కన్వీనర్‌గా ప్రొఫెసర్ రవీంద్రారెడ్డిని నియమించారు. ఎప్‌సెట్ కో ఆర్డినేటర్లుగా తారాకళ్యాణి, దుర్గాకుమార్, పీజీఈసెట్ కో ఆర్డినేటర్‌గా డాక్టర్ సత్యనారాయణ నియమితులయ్యారు.

విద్యా - ఉద్యోగ సమాచారం

ఏప్రిల్, మేలో ఓపెన్ స్కూల్ వార్షిక పరీక్షలు

హైదరాబాద్, ఫిబ్రవరి 5 (నమస్తే తెలంగాణ) : తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ వార్షిక పరీక్షలను ఏప్రిల్, మే మాసాల్లో నిర్వహించనున్నారు. షెడ్యూల్ త్వరలోనే విడుదలకానున్నది. పరీక్ష ఫీజును ఈ నెల 12 నుంచి 21 వరకు ఆన్‌లైన్‌లో చెల్లించాలని సొసైటీ డైరెక్టర్ శ్రీహరి తెలిపారు.

సీబీఎస్ఈ బోర్డు పరీక్షల అడ్మిట్‌కార్డులు విడుదల

హైదరాబాద్, ఫిబ్రవరి 5 (నమస్తే తెలంగాణ) : సీబీఎస్ఈ 10, 12వ తరగతి పరీక్షల అడ్మిట్ కార్డులు విడుదలయ్యాయి. ఈ నెల15 నుంచి పరీక్షలు ప్రారంభంకానున్నాయి. పదో తరగతి పరీక్షలు మార్చి 13 వరకు, 12వ తరగతి పరీక్షలు ఏప్రిల్ 2 వరకు కొనసాగుతాయి.

డీఏలపై నిరాశ మిగిల్చిన ప్రభుత్వం

హైదరాబాద్, ఫిబ్రవరి 5 (నమస్తే తెలంగాణ) : పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను విడుదల చేస్తారని ఎంతో ఆశగా వేచిచూసిన పెన్షనర్లకు ప్రభుత్వం నిరాశను మిగిల్చిందని పెన్షనర్ల జేఏసీ ఆవేదన వ్యక్తంచేసింది. తాజా కేబినెట్ సమావేశం సందర్భంగానైనా ప్రకటిస్తారని ఎదురుచూశామని జేఏసీ చైర్మన్ కే లక్ష్మయ్య, సెక్రటరీ జనరల్ టీ శుభాకర్‌రావు పేర్కొన్నారు.

హెల్త్ వర్సిటీకి కొత్త పాలక మండలి

హైదరాబాద్, ఫిబ్రవరి 5 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వం కాళోజీ నారాయణ రావు హెల్త్ యూనివర్సిటీకి నూతన పాలక మండలిని నియమిస్తూ, ఉత్తర్వులిచ్చింది. ఈ పాలకమండలిలో గాంధీ సూపరింటెండెంట్ రాజారావు, నిమ్స్ డైరెక్టర్ బీరప్ప, నిలోఫర్ సూపరింటెండెంట్ ఉషారాణి, నిమ్స్ రుమటాలజీ డీన్ లిజా రాజశేఖర్, ఉస్మానియా ప్రొఫెసర్ రవికుమార్, కాకతీయ మెడికల్ కాలేజీ ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు, ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ గురువారెడ్డి ఉన్నారు.

నేడు శ్రీశైలం ప్రాజెక్టుకు ఎన్డీఎస్ఏ బృందం

- **డ్యామ్ భద్రతపై పరిశీలన**

హైదరాబాద్, ఫిబ్రవరి 5 (నమస్తే తెలంగాణ): శ్రీశైలం ప్రాజెక్టు భద్రతను పరిశీలించేందుకు నేషనల్ డ్యామ్ సేఫ్టీ (ఎన్డీఎస్ఏ) బృందం మంగళవారం రానున్నది. కేంద్ర జలశక్తిశాఖ ఆదేశాల మేరకు ఎన్డీఎస్ఏ మెంబర్ వివేక్ త్రిపాఠి నేతృత్వంలో ఎన్డీఎస్ఏ డీడీ అమిత్ మిట్టల్, టెక్నికల్ మెంబర్ కమలేశ్ జైన్, సీడబ్ల్యూసీ, కేఆర్ఎంబీ మెంబర్‌తోపాటు ఇరు రాష్ట్రాల అధికారుల బృందం డ్యామ్‌ను 6,7,8న సందర్శించనున్నది. డ్యామ్ భద్రత, ఇతర అంశాలను పరిశీలించనున్నది. ఈ బృందంతో తెలంగాణ నుంచి ఈఎ న్సీ నాగేందర్‌రావు వెళ్లనున్నారు. 13, 14, 15న నాగార్జునసాగర్ డ్యామ్‌ను కూడా ఈ బృందం పరిశీలించనున్నది.

ఈనెల 9న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

తారకరామ 70 ఎ/సి - కాచిగూడ | SVC లక్ష్మీ ఎ/సి - కర్మన్‌ఘాట్
అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి | మహాలక్ష్మీ కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట్
సినీటౌన్ ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ | తాక్నూరి 70 ఎంఎం ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్
AMB ఎఎంబి సినిమాస్ - గచ్చిబౌలి | Cinépolis సుధ - శాలిబండ
AAA ఎఎఎ సినిమాస్ - అమీర్‌పేట్ | మిరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్
PRASADS ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ | మిరజ్ సినిమాస్ - ఐడిపిఎల్
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ | మిరజ్ సినిమాస్ - చందానగర్
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ | లక్ష్మినరసింహ - మియాపూర్
INOX సత్వనెక్లిస్ మాల్స్ - కవాడిగూడ | లక్ష్మీ కళ సినీప్రైడ్ - మూసాపేట్
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ | సినీమార్ట్ - ఆర్.సి.పురం
PVR ఆర్.కె - బంజారాహిల్స్ | AMR ఎఎంఆర్ - మౌలాలి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | PLATINUM ప్లాటినమ్ - అమీర్‌పేట్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్
PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి | ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్
PVR గలేరియా - పంజాగుట్ట | ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ | GPR జిపిఆర్ - కూకట్‌పల్లి
PVR పివిఆర్ - మూసారంబాగ్ | ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి | ASIAN సినీప్లానెట్ - కొంపల్లి
PVR ఐకాన్ - హైటెక్ సిటీ | MULTIPLEX విజయలక్ష్మీ - ఎల్‌బినగర్
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి | TIVOLI టివోలి - సికింద్రాబాద్
PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్ | ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinépolis మంజీర మాల్ - కూకట్‌పల్లి | ASIAN షా కాంప్లెక్స్ - చింతల్
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి | PLATINUM ప్లాటినమ్ - గచ్చిబౌలి
Cinépolis డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్ | JP జెపి ఎ/సి - చందానగర్
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ |
వెంకటరమణపద్మావతి - కాచిగూడ | BR హైటెక్ - మాదాపూర్
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ | శ్రీకృష్ణ 70ఎ/సి - ఉప్పల్
ఏషియన్ ముకుంద్ - మేడ్చల్ | SVC సంగీత - ఆర్.సి.పురం
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ | శ్రీసాయిరామ్ - మల్కాజ్‌గిరి
వైజయంతి ఎ/సి - నాచారం | శివశక్తి 70 ఎ/సి - కాప్రా
సాయిరంగ ఎ/సి - మియాపూర్ | గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
సుష్మ ఎ/సి - వనస్థలిపురం | SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ | శ్రీలక్ష్మీ 70 ఎ/సి - అల్వాల్
శ్రీరమణ 70 ఎ/సి - అంబర్‌పేట్ | శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ
జ్యోతి 70 ఎ/సి - ఆర్.సి.పురం | శివరంజని ఎ/సి - ఇస్నాపూర్
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ | వెంకటసాయి ఎ/సి - కీసర
అలంకార్ ఎ/సి - లంగర్‌హౌస్ | వెంకటేశ్వర ఎ/సి - గుమ్మడిదల
VLS శ్రీదేవి - చిలకలగూడ | సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం
రంగ/భుజంగ ఎ/సి - జీడిమెట్ల | వెంకటేశ్వర ఎ/సి - తూప్రాన్
రామకృష్ణ 70 ఎ/సి - అబిడ్స్ | శ్రీ కృష్ణ ఎ/సి - అలియాబాద్
SVC ఈశ్వర్ - అత్తాపూర్ | మహేశ్వరి ఎ/సి - మహేశ్వరం
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ |
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ |
మరియు మీ అభిమాన థియేటర్లలో GLOBAL CINEMAS LLP

సుదర్శన్ 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.30,6.00,9.30 ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15
SVC శ్రీలక్ష్మీ & ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30
లక్ష్మీ కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మీ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00

PRASADS ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 8.00PM | INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 1.20PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 2.05PM | INOX సత్వనెక్లిస్ మాల్స్ - కవాడిగూడ 4.30PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 4.15PM | INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 4.15PM
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 1.20PM | AMR ఎఎంఆర్ - మౌలాలి 10.15PM
PVR గలేరియా - పంజాగుట్ట 10.50PM | ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 4.30PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 1.40PM | లక్ష్మీకళ - మూసాపేట్ 9.40PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 4.30PM | ఎం.జె.ఆర్ - నారపల్లి 7.25PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 4.40PM | సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 1.35PM
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 4.40PM | AMB ఎఎంబి - గచ్చిబౌలి 1.10,7.00PM
Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి 2.00PM | AAA ఎఎఎ - అమీర్‌పేట్ 1.05,7.20PM
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి 1.50PM | cinemart సినీమార్ట్ - ఆర్.సి.పురం 7.40PM
Cinépolis డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్ 4.20PM | JP జెపి - చందానగర్ 10.10,4.35PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 4.40PM |
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 2.15PM |